## 50. వ్యాధిగ్రస్తులను పరామర్శించుటలో గల విశిష్ఠత

149. హజ్రత్ అలీ బిన్ అబీతాలిబ్ (రజి) ఇలా సెలవిచ్చారు: ఎవరైతే తన ముస్లిం సోదరుడైన రోగిని పరామర్శించడానికి వెళ్ళుతారో అతను కూర్చునే వరదాకా స్వర్గవనాల పళ్ళు, ఫలాల మధ్య నడుస్తూ ఉంటాడు. అతను కూర్చున్నంతసేపు అల్లాహ్ కారుణ్యం అతన్ని కమ్ముకుంటుంది. ఉదయం వేళ పరామర్శకు వెళ్ళినట్లయితే సాయంత్రం వరకు డెబ్బైవేల దైవదూతలు అతనికోసం దుఆ చేస్తూ ఉంటారు. అలాగే సాయంత్రం వేళయితే ఉదయం వరకు డెబ్బైవేల దైవదూతలు అతనికోసం దుఆ చేస్తూ ఉంటారు. ఇలా ప్రవక్త ముహమ్మద్ (స) చెప్తుండగా నేను విన్నాను.[2] (ఇబ్ను మాజ 1-244, తిర్మిదీ 1-286, అహ్మద్).

2. అత్తిర్మిదీ ఉల్లేఖించారు, ఇబ్నుమాజహ్, అహ్మద్ మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 1/244, సహీహ్ అత్తిర్మిదీ 1/286 మరియు అలాగే అహ్మద్ షాకిర్ దీనిని సహీహ్ అన్నారు.